# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 29 జులై 2025


## రేపు శ్రీహరికోట నుంచి
## రాకెట్ లాంచింగ్ విహారయాత్రకు బస్సు ఏర్పాటు

బద్వేల్ అర్బన్, జులై 28, ప్రభాత వార్త

ఈనెల 30న శ్రీహరికోట నుంచి రాకెట్ లాంచింగ్ ప్రత్యక్షంగా చూసేందుకు ఆర్టీసీ తరఫున బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. బుధవారం ఉదయం 6.00 గంటలకు ఆయా స్కూల్/కాలేజ్ వద్ద నుండి బస్సులు బయలుదేరును. ఒకరికి టికెట్ ధర బద్వేల్ నుండి రూ.800/ పోరుమామిళ్ల నుండి రూ.1000/ ఇస్రో . 1000/ ఇస్రో స్లాట్ బుకింగ్ కొరకు విద్యా సంస్థల నుండి రిజిస్ట్రేషన్ కాపీఅందజేయవలసినదిగా కోరారు. అలాగే విద్యార్థుల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు మీ విద్యాసంస్థ నుండి వచ్చేవారి విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్ లు విద్యాసంస్థల కరస్పాండెంట్లు పేరు, జెండర్, వయసు ఆధార్ కార్డు నెంబరు జాబితా తయారు చేసి ఇవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరు. బుధవారం ఉదయం 6.00 గంటలకు బయలుదేరి 1) నేలపట్టు పక్షుల నివాస క్షేత్రం, 2. సూళ్ళూరు పేట అమ్మవారి గుడి (చెంగాలమ్మ గుడి), 3. పులికాట్ సరస్సు, 4. శ్రీహరికోట లాంచింగ్ కేంద్రము షార్ మ్యూజియం. ఈ ప్రదేశాలు చూసిన తరువాత స్కూల్ లేదా కాలేజీ దగ్గర కు చేరుకుంటుందన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు



ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాజంపేట, జులై 28 ప్రభాతవార్త

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్లక్ష్యం చూపకుండా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అత్యంత ప్రాధాన్యతతో జవాబుదారితనంతో పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలనుపరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యకు సంబంధించిన పరిష్కారంతోపాటు ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ ని కూడా ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ విషయాన్ని గుర్తుంచుకొని అధికారులందరూ ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రయాసలతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పెట్టుబడుల కోసమే సిఎం సింగపూర్ పర్యటన

### రాకుండా అడ్డుకునేందుకు జగన్ కుట్ర : రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ధ్వజం

రాజంపేట, జూలై 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో పెట్టుబడుల సింగపూర్ పర్యటనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెళ్తే పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి, శరవేగంగా అభివృద్ధి చెందుతోందని జగన్ ఓర్వలికి ఇలా కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయనే దురుద్దేశంతో పెట్టుబడులు రాకుండా చేసేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రానికి వస్తున్న కంపెనీ లపైన కూడా వైసీపీ నేతలు బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల రాష్ట్రాన్ని దోచుకొని పారిశ్రామికీకరణ అనే పదమే రాష్ట్రంలో వినపడకుండా చేసి ప్రజల జీవనోపాధిని వైసీపీ నేతలు దారుణంగా దెబ్బతీశారని పేర్కొన్నారు. పేదల భూములు దోచుకోవడానికే మీరు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొస్తే మేము అంతర్జాతీయ కంపెనీల తీసుకొచ్చి యువతకు ఉపాధి అందిస్తున్నామని అన్నారు. పారిశ్రామికవేత్తల విశ్వాసం, నమ్మకం కల్పించి రాష్ట్రానికి చంద్రబాబు పరిశ్రమలు తెస్తుంటే వైసీపీ భవిష్యత్ చీకటి మయం అవుతుందనే భయంతో తాడేపల్లి ప్యాలెస్ నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రాన్ని కాపాడేందుకు పరిశ్రమలను ఆకర్షించడానికి ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పారిశ్రామిక, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్ వంటి పాలసీలను తీసుకువచ్చి భూమి, విద్యుత్ వంటి రాయితీలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అందువల్ల ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, రెన్యూ, మిట్టల్, ఎన్ఎస్ఆర్ వంటి ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయని వెల్లడించారు. నాడు మీరు తెచ్చిన పరిశ్రమలు ఏంటయ్యా అంటే బొబ్బట్లు, అప్పడాలు మొదలగు చిరుబండరాల పరిశ్రమలు తెచ్చామని నిస్సిగ్గుగా చెప్పుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్సీఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, హెచ్ఎస్బీసి, ట్రైటాన్స్, లులూ గ్రూప్, బిఆర్ షెట్టి గ్రూప్, ఎపీపీ పేపర్ పరిశ్రమ, 17 కియా అనుబంధ సంస్థలు, అశోక్ లేల్యాండ్, అమర్ రాజా బ్యాటరీస్ మొదలగు కంపెనీలను తరిమేశారని గుర్తు చేశారు. పెట్టుబడులు ఎంతో చ్చాయి అంటే "ఇప్పుడే పెట్ట గుడ్డు పెట్టింది, పొదగడానికి సమయం పడుతుందంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసి వైసీపీ నేతలు నేడు అభివృద్ధిని అడ్డుకునే పనిలో ఉన్నారని విరుచుక పడ్డారు. రాష్ట్రానికి వస్తున్న కంపెనీ లపైన కూడా వైసీపీ నేతలు బురద జల్లుతున్నారని. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల మినహా మరే ఇతర సంస్థలకు మేము ఎకరా 99 పైసలకే ఇవ్వలేదని స్పష్టం చేశారు. కంపెనీలకు భూకేటాయింపు లపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉర్సా డేటా సెంటర్కు ఎకరా 55 లక్షలు, ఐటీ ఆఫీస్కు ఎకరా కోటి చొప్పున భూమి కేటాయించామని గుర్తు చేశారు. 2014-19 మధ్య కూడా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, యూకే, దావోస్, జపాన్ వంటి దేశాల్లో పర్యటించి 65,327 కోట్ల విదేశీ పెట్టుబడులను తీసుకువచ్చి 14.7 శాతం వాటాతో ఎఫ్ఐల్లో దేశంలోనే రెండో స్థానంగా ఏపీని చంద్రబాబు నిలిపారని మంత్రి గుర్తు చేశారు. మీరేం సాధించారో చెప్పాలని సవాల్ విసిరారు. ఐదేళ్ల జగన్ రెడ్డి అసమర్థ పాలన వలన ఎఫ్ఐల్లో దేశంలో ముందుండాల్సిన రాష్ట్రం రూ. 6,808.20 కోట్లతో అట్టడుగుకు చేరిందని వెల్లడించారు. కోర్టు అనుమతి తీసుకొని మరీ సతి సమేతంగా ప్రత్యేక విమానంలో దావోస్ పర్యటనకు పెట్టుబడుల కోసం అని చెప్పి ప్రజా ధనంతో జగన్ రెడ్డి ఫ్యామిలీ టూర్ వేశారని ఆరోపించారు. దావోస్, జర్మనీ, అమెరికా వంటి దేశాల్లో పర్యటనలు చేసి ఒక్క కంపెనీ, పెట్టుబడులు తీసుకురాకుండా అవి కేవలం ఫొటో షూట్లు, మీడియా ప్రచారాలకు మాత్రమే పరిమితం చేశారని ధ్వజమెత్తారు.



ప్రస్తుతం సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ప్రతిష్టతను పెంచడమే ప్రధాన అజెండాగా పర్యటిస్తున్నారని గుర్తు చేశారు. ఫిన్టెక్, డిజిటల్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో ప్రపంచంలో ముందున్న కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావాడమే లక్ష్యంగా వెళ్లారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనువైన వాతావరణాన్ని, వనరులను గురించి పారిశ్రామికవేత్తలకు వివరించేందుకు వెళ్లారని పెద్ద ఎత్తున పరిశ్రమలు రావడం, పెట్టుబడులు రావడం అన్నారు. ఒకసారి దావోస్లో ని వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు హాజరై అనేక దిగ్గజ కంపెనీలతో ప్రత్యేక సమావేశామయ్యారని పేర్కొన్నారు. జగన్ రెడ్డిలా విదేశాలకు వెళ్ళేది పబ్లిసిటీ కోసమో సొంత వ్యాపారాలను చక్కదిద్దుకోవడంకోసమో కాదని మంత్రి విమర్శించారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి





జమ్మలమడుగు, జూలై 28 : ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. రాష్ట్ర ప్రభుత్వ విప్ జమ్మల మడుగు శాసన సభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1వ తేదీన.. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రానికి రానున్నారన్నారు. అందులో భాగంగా జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తారన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ దారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. కాగా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 31 వ తేదీ సాయంత్రం నాటికి ముఖ్య మంత్రి పర్యటన కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డిఎల్పిఓ ను మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారుముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్, గ్రీవిన్స్ డెస్కలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ విప్ మరియు జమ్మల మడుగు శాసన సభ్యులు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ ముఖ్యమంత్రి పర్యటన ను విజయవంతం చేయుటకు జిల్లా అధికారులందరూ కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ఠ బ్యారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో.. జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, మెప్మా, డీఆర్డీఏ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి, అదిశేషారెడ్డి, ఎస్డీసీ లు వెంకటపతి, రంగస్వామి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈవో ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమికి ఉప ఎన్నిక సవాలే...!!

### పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ
### రేపటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం
### 12న పోలింగ్, 14న కౌంటింగ్

రాజంపేట, జులై 28 ప్రభాతవార్త

జిల్లాలో ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసిల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలంసాహ్ని సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పులివెందుల జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించారు .దీంతో అక్కడ ఖాళీ ఏర్పడింది. అలాగే ఒంటిమిట్ట జెడ్పిటిసిగా ఎన్నికైన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో రాజీనామా చేశారు. దీంతో ఒంటిమిట్ట కూడా ఖాళీ ఏర్పడింది. అందువల్ల ఈ రెండు జెడ్పీ స్థానాలకు ఎన్నికల సంఘం ఎన్నిక నిర్వహిస్తోంది. ఈనెల 30న అంటే బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. నామినేషన్ దాఖలు తీసేందుకు ఆగస్టు 1చివరిగడువు. రెండో తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. దీనిపై మూడో తేదీ అప్పీల్ కు వెళ్లే అవకాశం ఇస్తారు. 4వ తేదీన అప్పిలకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని ప్రకటిస్తారు. 5 తేదీ నామినేషన్ ఉపసంహరించుకొనేందుకు చివరి గడువు. ఇదేరోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. 12 తెదిన రెండు జెడ్పిటిసి స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. 14 న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు వైసిపి స్థానాలే... పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి స్థానాలు రెండు వైసిపి వైసిపివే. పులివెందుల స్థానాన్ని గెల్చుకోవడం ఈ దఫా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి నల్లేరుపై నడక కాదని చెప్పవచ్చు. అయితే వైసీపీకి గట్టి పోటీ ఇవ్వడం అక్కడ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, మరో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి కూడా అధికార పార్టీకి పరువు దక్కాలంటే ఆషామాషీ కాదు. మరోవైపు ఒంటిమిట్టలో గెలుపు కూడా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కి సవాల్ గా మారనుంది. ఇక్కడ కూడా నుంచి కూటమి నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది.

## విద్యార్థులకు సామాజిక బాధ్యత గుర్తు చేయాలి

### ఎమ్మెల్యే షాజహాన్ భాషా




మదనపల్లె, జులై 28 ప్రభాతవార్త

విద్యార్థులకు సామాజిక బాధ్యత గుర్తు చేస్తూ, వారికి సామాజిక స్పృహ కల్పించాల్సిన బాధ్యత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల మీద ఉంటుందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాషా పేర్కొన్నారు. సోమవ్వార పుంగనూరు రోడ్డు లోని, గ్రీన్ వ్యాలీ స్కూల్ లో 10 జిల్లాలకు చెందిన కస్తూరీబా గాంధీ బాలికా విద్యాలయాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు 6 రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైనది. నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, నంద్యాల మరియు సత్య సాయి జిల్లాలకు చెందిన 173 ఉపాధ్యాయినిలు శిక్షణా కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో స్ఫూర్తి రగల్చాలన్నారు. సామాజికాంశాల పట్ల విద్యార్థులకు ఉత్తమ అవగాహన కల్పించటం ద్వారా వారిని పోటీ ప్రపంచములో ముందుంచగలమన్నారు. కస్తూరి బా పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న పేద బాలికలను దత్తత తీసుకుని వారి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయినుల మీద ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కెజీబీవీ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టరు సి.దేవరాజు, దిలీవీ మరియు ఇంచార్జి కరుణాకర్, వెండర్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రీన్ వ్యాలీ విద్యాసంస్థ ఛైర్మెన్ నాగరాజు, డైరెక్టరు రంగా రెడ్డి, అడ్మిన్ దివాకర్, శిశి లు, 10 జిల్లాల నుండి హాజరైన ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు పర్యటనలో భాగంగా.. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని పతంగి రామన్న రావు (పీఆర్) శతాబ్ది ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణ ఎలా సాగుతోందని అడుగుతూ.. కిచెన్ నిర్మాణ పనులు చేపడుతున్న ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చిన జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవనిర్మాణ సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలి

రాజంపేట, జులై 28 ప్రభాతవార్త

భవనిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే భవన నిర్మాణ సంక్షేమ చట్టం అమలుకై అన్ని జిల్లా కేంద్రాల కలెక్టర్ కార్యాలయాల వద్ద అలాగే తాసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదీయా దేవికి రాజంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందివ్వడం జరిగింది. భవన నిర్మాణం ప్రమాదాలతో కూడుకున్న పని ప్రతిరోజు నిర్మాణాల దగ్గర కార్మికులు గాయపడుతున్నారు. అలాగే నిత్తైన భవనాల నుంచి పడి కూడా మరణిస్తున్నారు .అలాంటి కార్మికులకు వారిని నమ్ముకున్న వారికి అనాథలవుతున్నారు .అటు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. 1996లో అమలైన చట్టాన్ని మిగతా రాష్ట్రాల్లో అమలు అయినా ఆంధ్రప్రదేశ్లో మాత్రం 2009లో గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ చట్టాన్ని అమలు చేశారని, దాదాపు పది సంవత్సరాలు ఈ చట్టం అమలు అయిందని, కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు. 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ సంక్షేమ చట్టంలో ఉండే నిధులను వాడుకొని ఉన్న నిధులను దారి మళ్లించారని పేర్కొన్నారు. కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ దాదాపు 30 వేల క్లయములను పెండింగ్లో పెట్టారని ,ఈ విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కార్మికులు తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాలి చంద్రయ్య ,సహాయ కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు అరమయ్యే గారి సుబ్రహ్మణ్యం, సుబ్బరాయుడు, మల్లికార్జున, ప్రభాకర్రావు, కాయల రమణ, గడే రమణ, రంగస్వామి పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

## విలువలతో కూడిన రాజకీయం చేయాలి

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ వర ప్రసాద్ వైసీపీ కోవర్ట్
### బీటెక్ సజ్జలను కలిసినట్టు ఆధారాలు చూపించగలరా
### టిడిపి కాదు వైకాపాన్ని అవినీతి పార్టీ
### ఎంపీని నమ్ముకొని రెండు కోట్ల అప్పు చేసిన్నది వాస్తవం కాదా
### రాంగోపాల్ రెడ్డి కోసమే బీటెక్ రవి పనిచేసారు
### హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



పులివెందుల, జూలై 28, ప్రభాత వార్త:

బీటెక్ రవిపై విమర్శలు చేసే స్థాయి మీది కాదని జాతకాలు బయటపడితే వైయస్ కుటుంబ సభ్యులు వారి గేటు వద్దకు కూడా రాని వారిని ఖబర్దార్ గుర్తుపెట్టుకోవాలని హస్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా అన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా జిల్లా కార్యదర్శి అమర్, జిల్లా వాణిజ్య విభాగపు కార్యదర్శి నల్లగారి భాస్కర్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముద్దనూరు ఆర్అండ్బిలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ కలిసి వల్లి తర్వాత జగన్ మోహన్ రెడ్డి దగ్గరకు వెళ్ళి లబ్ధి పొందాడని దీనికి మా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. సతీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో వైకాపా నాయకులు సతీష్ రెడ్డి విలువలతో కూడుకున్న రాజకీయ నాయకుడు కాబట్టే వైకాపాలో చేరాడని చెప్పడం చూస్తే ఏదో ప్రెస్ మీట్ చెప్తే ప్రజలు నమ్ముతారు అనుకోవడం వారి అపోహాన్ని సతీష్ రెడ్డి గురించి మీకంటే మాకే బాగా తెలుసని అయినా బీటెక్ రెవెన్యూ విమర్శించే స్థాయి మీకు లేదని మీ జాతకాలు బయట పెడితే వైఎస్ కుటుంబ సభ్యులు మిమ్మల్ని దగ్గర కూడా రానివ్వరని వారన్నారు. మొన్న కేసులో అరెస్టు అయితే ఆరోగ్యం బాగా లేదు ఏదో ఒకటి సాయం చేయమని తెలుగుదేశం పార్టీ నాయకులను వరప్రసాద్ మరియు వారి బంధువులు కోరడం వాస్తవం కాదా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వివేకానంద రెడ్డిని ఓడించడానికి బీటెక్ రవికి సహకరించిన మాట వాస్తవ కాదా అన్నారు. మీరు ఆరోజు సహహరించారు కాబట్టే బీటెక్ రవి గురించి ఎక్కడ మాట్లాడలేదు అని బీటెక్ రవి విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నాడు అని కాబట్టే మీ జాతకాలు బయట పెట్టలేదు అన్నారు. పోలింగ్ బూత్ లో మా ఏజెంట్ల మీద దాడులు చేసినా కూడా తట్టుకొని పులివెందులలో పట్టభద్రుల ఎన్నికలలో మెజార్టీ తెప్పించిన వ్యక్తి బీటెక్ రవి అని అటువంటి వ్యక్తి రాంగోపాల్ రెడ్డినీ ఓడించాలని ఎలా చూస్తాడు అని ప్రశ్నించారు. బీటెక్ రవి గురించి ఇలాగే అడ్డుగోలుగా అవాస్తవాలు మాట్లాడితే సహించేది లేదు అని ఒక్కొక్కరి బండారాలు మొత్తం బయట పెడతా అని ఇదే వరప్రసాద్ ఆరు నెలల క్రితం తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి ఎంపీ అవినాష్ రెడ్డిని నమ్ముకొని 2 కోట్లు నష్టపోయిన ఆదుకోండి అని అడిగినది వాస్తవం కాదా అన్నారు. ఇప్పటికైనా విలువలతో కూడిన రాజకీయాలు చేస్తే మంచిదని లేకపోతే మీ బండారాలన్నీ బయట పెట్టాల్సి వస్తుందన్నారు.

## కుందూ నదికి జలకళ



**దువ్వూరు, జూలై 28, ప్రభాతవార్త:**
ఎగువ ప్రాంతాల్లో వర్షాలు రావడంతో శ్రీశైలం ప్రాజెక్టు నుండి పోతిరెడ్డి పాడు ద్వారా నీరు వదలడంతో కుందూ నది జలకళను సంతరించుకున్నది. ప్రస్తుతం కుందూ నదిలో రాజోలి వద్ద 14వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు కేసీ కాలువ అధికారులు తెలిపారు. కర్నూలు, కడప జిల్లాలలో వర్షాలు లేకపోయిన కేవలం పోతిరెడ్డి పాడు ద్వారా వచ్చే నీరు కుందూనదిలో ప్రవహిస్తుందని అధికారులు తెలిపారు. దీంతో ప్రవహిస్తున్న నీరు నెల్లూరు జిల్లా సోమశీల ప్రాజెక్టుకు వెళుతుందన్నారు. అలాగే వెలుగోడు వద్ద నుండి తెలుగు గంగ ప్రధాన కాలువ నీరు విడుదల చేయగా ఎస్సార్-1 పూర్తిగా నిండి ఎస్సార్-2లోకి వెళుతుంది. అలాగే కాలువ ద్వారా గంగా జలాలను చింత కుంట చెరువులోకి నీటిని వదులుతున్నారు. ఏదిఏమైనా దువ్వూరు మండలంలో ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు లేకపోయిన అటు కేసీ కెనాల్, కుందూ నది తెలుగు గంగ కాలువలకు నీరు అందడంతో రైతులు పంటల సాగుకు సిద్ధం అవుతున్నారు.

## 20 టన్నుల యూరియా రాక

**దువ్వూరు, జూలై 28, ప్రభాతవార్త:**



మండలంలోని దువ్వూరు, నీలాపురం రైతు సేవా కేంద్రాలకు సోమవారం 20టన్నుల యూరియా వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. దువ్వూరులో ఉన్న యూరియాను ఎర్రబల్లె రైతులకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మంగళవారం నాడు పెద్దజొన్నవరం, అన్నపుసాత్రపల్లె, దువ్వూరు రైతు సేవాకేంద్రాలలో యూరియా అందిస్తాం అన్నారు. అవసరం ఉన్న మేరకే యూరియా కొనుగోలు చేసుకోవాలన్నారు. అనవసరంగా కొని ఇళ్లల్లో పెట్టుకోవద్దని ఆయన సూచించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**దువ్వూరు, జూలై 28, ప్రభాతవార్త:**
ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వివిధ వినతిపత్రాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వెంటనే స్పందించి పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వివిధ ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం స్థానిక సిబ్బందితో మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ధరఖాస్తులను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శివప్రసాద్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఎరువులైన ఎమ్మార్పీ రేట్లకే ఇవ్వాలి

**పోరుమామిళ్ల రూరల్, జూలై 28ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్ రెడ్డి డీలర్స్‌తో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం . మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఎరువులు అయిన ఎమ్మార్పీ ధరలకే విక్రహించాలని రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, రైతు అడిగినా ఎరువులు మాత్రం ఇవ్వాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలి, స్టాక్ వివరాలు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. స్టాక్ వివరాలు 15 రోజులకు ఒక్కసారి సమర్పిం చాలన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నిరకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని, రికార్డు సక్రమంగా నిర్వహించాలి లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియ జేశారు. 4 రైతు సేవా కేంద్రాలకు 40 టన్నుల యూరియా మంజూరు కావడం జరిగింది. అవసరం ఉన్నారైతులు టేకూరుపేట, సిద్దవరం, అక్కల రెడ్డిపల్లి, కవలకుంట రైతు సేవకేంద్రాలలో పొందవచ్చున్నారు. ఈకార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల లోని ఎరువుల డీలర్స్ పాల్గొన్నారు.

## 33 వ వార్డు వైసిపి కన్వీనర్‌గా ఓబులాపురం ఓబులేసు

**బద్వేల్ అర్బన్, జూలై 28, ప్రభాత వార్త**



33 వ వార్డు వైసిపి కన్వీనర్‌గా ఓబులాపురం ఓబులేసు ఎన్నికయ్యారు. ఈ మేరకు బూతు కన్వీనర్ గా బద్వేల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వై ఎస్ ఆర్ సి పి పార్టీ తరఫున తన ను నియమించిన జిల్లా కార్యవర్గానికి ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి కి, శాసనసభ్యురాలు సుద కి, మాజీ కూడా చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి సింగసాని గురు మోహన్ కు మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డికి , మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డికి మరియు 33 వ వార్డు ఇన్చార్జ్ రామనబోయినయిన శ్రీనివాస్ యాదవ్‌కి మరియు మున్సిపాలిటీ కార్యవర్గానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా తన వంతు శ్రమిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారూ.

## ఎంపీ మిథున్ విడుదల కావాలని పూజలు

**పీలేరు జూలై 28 ప్రభాతవార్త :**
అక్రమ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జైలు నుంచి క్షేమంగా కడిగిన ముత్యముల విడుదల కావాలని కోరుతూ సోమవారం కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వైఎస్సార్సీపీ యువ నాయకులు సునీల్ కుమార్రెడ్డి ఆధ్వర్యంలో 101 కొబ్బరి కాయలు కొట్టి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ తనకు సంబంధం లేని కేసులో పెద్దిరెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం రాజకీయ కుట్రంలో భాగంగానే మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని ఆరోపించారు. మిథున్ రెడ్డి ఆరోగ్యం బాగా ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కేసులో మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకొస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, నాయకులు ఉదయ్ కుమార్, ఆనంద్, షాకీర్ కాలనీ చిన్న, సురేంద్రరెడ్డి, విక్టరీ వెంకటరమణారెడ్డి, పెద్దోడు, రమణ, పరమేష్, కరీముల్లా, మధు, ఉబేదుల్లా, సాయి, బాను, లక్ష్మి రాజ్యలక్ష్మి నపూరా తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరికాయలు కొడుతున్న వైసిపి నాయకులు

## విధి నిర్వహణలో ఆటంక పరిచిన సిబ్బందిని తొలగించాలి

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 28 ప్రభాతవార్త :**
మతం పేరుతో విధినిర్వంలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ను ఆటంకపరచిన సిబ్బందిని తొలగించాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం సోమవారం ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నంద్యాల జిల్లా ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ డ్యూటీ నిమిత్తం శ్రీశైలంకు వెళ్లే క్రమంలో ఎప్పుడూ లేని విధంగా ఆలయ గేట్ సెక్యూరిటీ సిబ్బంది టోపి తీస్తేనే అనుమతి ఇస్తామని చెప్పడం జరిగింది. అందుకు అతను వ్యతిరేకించడంతో బండి ఆపాలని కానిస్టేబుల్ కోరారు. ఈ వీడియో వైరల్ కావడంతో ఈ విషయం గురించి డిపో మేనేజర్ తో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపీజే) తరఫున ఫోన్లో మాట్లాడగా ఆర్టీసీ అధికారులు కూడా సీరియస్ గా ఈ విషయం గురించి ఆలయ ఈవోతో మాట్లాడి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారన్నారు. మొత్తం అక్కడి సెక్యూరిటీలోని ఒక వ్యక్తి కావాలనే గందరగోళం చేస్తున్నాడని ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని మతసామరస్యాన్ని ఆంధ్రప్రదేశ్ లో కాపాడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా అతనిపై చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నకిలి పట్టాల కేసులో మిగతా ముగ్గురు అరెస్ట్

**బద్వేలు, జూలై 28, ప్రభాతవార్త**
ఇటీవల కాలంలో బద్వేలులో దొంగ పట్టాలు మరియు నకిలీ సీళ్ళు కేసులో 13 మంది పై కేసు నమోదు చేసిన విషయం విధితమే. గోపవరం తహసిల్దార్ రెడ్డి ఫిర్యాదు మేరకు వీరిపై కేసు నమోదు చేసిన చేయగా వీరిలో పదిమందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచిన విషయం తెలిసిందే. కాగా మిగతా ముగ్గురిని సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిలో కలసపాడు మండలానికి చెందిన వీఆర్ఏ షేక్ అల్లా బకాష్, సూర్యపల్లె గ్రామానికి చెందిన వీఆర్ఏ. పెంచలయ్య లతో పాటు పట్టణంలోని సుమితా నగర్‌కు చెందిన. మెదిమల ఎర్రోములను ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మైదుకూరు ఎస్ డి పి ఓ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో, సి ఐ రాజ గోపాల్ పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోని నెల్లూరు రోడ్ నందు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరచగా సదరు ముద్దాయిలకు14 రోజులు రిమాండ్ నిమిత్తం కడప సెంటర్ జైల్‌కు పంపినట్లు తెలిపారు .

## జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలి..

**కడప కార్పొరేషన్ జూలై 28 ప్రభాతవార్త:**



ఇంటర్మీడియట్ పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో డిగ్రీ అడ్మిషన్లు జరగలేదు. ఇంజనీరింగ్ అడ్మిషన్లు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యదర్శి వెంకట్ గోపి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లికార్జున లు అన్నారు. సోమవారం కడపలో విలేకరులతో వారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 77ను రద్దుచేసి.. ప్రైవేటు కళాశాలలో పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలని కోరారు. కొత్త మెడికల్ కళాశాలలో పీపీపీ విధానాన్ని రద్దుచేసి పూర్తి స్థాయిలో గవర్నమెంట్ ద్వారానే కళాశాల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సరైన వసతులు లేవన్నారు. వైయస్సార్ ఆర్కిటెక్చర్ మరియు ఫైనాన్సు విశ్వవిద్యాలయంకు సి ఓ ఎస్ గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్, నగర కార్యదర్శి కిషోర్, రోహిత్, యశ్వంత్ పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి



**వేంపల్లె: జూలై 28 ప్రభాత వార్త**
సోమవారం నాడు నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంపల్లె పట్టణం కడప రోడ్డులోని శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి చేరుకోవడం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన పరిసర ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. కొంతమంది వ్రతం తీసుకుని ఉపవాసంతో పూజలు నిర్వహించగా, మరికొంత మంది నాగదేవతలకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. భక్తుల సందర్శనతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిపోయాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకూ అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదించారు. నాగులచవితి సందర్భంగా జరిగే ఈ పూజల ద్వారా కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం నెలకొంటుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ పూజారి గిరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఏనుగుల బారి నుండి రైతులను రక్షించండి..

**వేంపల్లె : జూలై 28 (ప్రభాత వార్త):**



గత కొంత కాలంగా ఏనుగుల దాడులు ఎక్కువయ్యాయని, వీటి బారి నుండి ప్రజలను, ప్రత్యేకించి రైతులను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆహారం, నీటి కొరత, గుంపుల మధ్య పోరాటం తదితర కారణాల వల్ల ఏనుగులు అడవులు వదిలి సమీపంలోని గ్రామాల్లోకి వచ్చి పంటపొలాలను తిని, త్రొక్కి నాశనం చేయడమే కాకుండా రైతులను తొక్కి చంపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 జనవరి 18 న చంద్రగిరి మండలం, కందులవారి పల్లె ఉప సర్పంచ్ , టిడిపి నాయకులు రమేష్ చౌదరిని ఏనుగులు తొక్కి చంపాయి. 2025 ఏప్రిల్ 25 న చిన్న గొట్టి గళ్ళు మండలం చిట్టే చర్ల గ్రామానికి చెందిన సిద్దయ్యను తొక్కి చంపాయి. ఈ నెల 26 వ తేదీ శనివారం చిత్తూరు జిల్లా, సోమల మండలం, దిగువ కొత్తూరు గ్రామానికి చెందిన రామ కృష్ణ రాజు అనే రైతును పొలం వద్ద ఏనుగులు తొక్కి చంపాయి. చిత్తూరు, అన్నమయ్య, విజయ నగరం జిల్లాలలో ఏనుగుల దాడులు ఎక్కువయ్యాయని. ఇటీవలి కాలంలోనే దాదాపు 30 మంది చనిపోయారు. 300 ఎకరాలలో పంట ధ్వంసమైంది. రైతులకు కంటి మీద కునుకు లేదు. కర్ణాటకకు పోయి పవన్ కల్యాణ్ తెచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియడం లేదు. స్వర్ణాంధ్ర, వికసిత ఆంధ్ర సంగతి దేవుడెరుగు,ముందు ఏనుగుల బారి నుండి రైతులను, ప్రజలను కాపాడాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎంపీటీసీ కృష్ణయ్య మృతి

**పెండ్లిమర్రి, జులై 28, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం యాదవాపురం గ్రామానికి చెందిన వైసీపీ ఎంపీటీసీ ఆదిమూలం కృష్ణయ్య(78) సోమవారం ఉదయం కన్నుమూశారు. ఉదయం 8 గంటల సమయంలో చాతిలో నొప్పిగా ఉందంటే కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఆయన నాలుగేళ్ల క్రితం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతనికి భార్య వెంకట సుబ్బమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## చరిత్ర సబ్జెక్ట్ నిపుణుల కమిటీలో డాక్టర్ బాలకొండ గంగాధర్..

**వేంపల్లి: జూలై 28 (ప్రభాత వార్త):**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉన్నత విద్య ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లైంది .ఉన్నత విద్య అనంతరం విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని ఉన్నత ఆశయంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రారంభించిన నూతన విద్యా విధానం 2021 మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుట ను షురూ చేసింది. దీనిలో భాగంగా వివిధ శాఖలకు నిపుణులు కమిటీలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో నూతన పాఠ్య ప్రణాళికలను ఏర్పాటు చేస్తూ ఉంది .అందులో మన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా అవకాశం దక్కించుకున్నారు. ఈనెల 25వ తారీకు నుంచి 27వ తారీకు వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో ఉన్నత విద్యాశాఖ చైర్మన్ మధు మూర్తి పర్యవేక్షణలోడిగ్రీ మూడు సంవత్సరముల మేజర్ మరియు మైనర్ సబ్జెక్టుల సంబంధించి పాఠ్య ప్రణాళికను తయారు చేయడం ప్రారంభించారు. చరిత్ర శాఖకు సంబంధించి గత 60 సంవత్సరాలుగా సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో ఉండి అంతగా ప్రాముఖ్యం పొందని చరిత్రను నేడు ప్రజలలోకి తీసుకురావలసిన అనేక అంశాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆదేశించారు. కొత్త పాఠ్య ప్రణాళికలో మన సంస్కృతిని ,వారసత్వ చరిత్రను ఎలాంటి వివక్షత లేకుండా అన్ని విషయాలను చేర్చడం జరిగింది. ఈ నిపుణుల కమిటీకి ఆచార్య డి వెంకటేశ్వర రెడ్డి చైర్మన్ గా వ్యవహరించగా, ఆచార్య కృష్ణ ప్రసాద్ ,ఆచార్య బాలకొండ గంగాధర్, సహాయ ఆచార్యులు డాక్టర్ రాజ మహమ్మద్ ,డాక్టర్ సురేంద్ర , డాక్టర్ సహదేవులు సభ్యులు వ్యవహరించారు. నూతన పాఠ్య ప్రణాళికలో ఒకవైపు ఆంధ్ర ప్రదేశ్ ప్రాచీన, మధ్యయుగ ,ఆధునిక చరిత్రలతో పాటు భారతదేశ చరిత్రను కూడా సంపూర్ణంగా చేర్చడం జరిగిందని వారు చెప్పారు .అంతేగాక రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే అన్ని పోటీ పరీక్షలకు చరిత్ర చాలా ముఖ్యం కాబట్టి వాటిని కూడా పూర్తిగా చేర్చడం జరిగింది .దానితోపాటు డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించే పర్యాటక రంగం ,పర్యాటక గైడెన్స్ మ్యూజియం జర్నలిజం లాంటి కోర్సులను కూడా ఈ పాఠ్య ప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బహుళ అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడుతుందని అన్నారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన ఉండాలి

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 28, ప్రభాత వార్త :**



ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని త్రీ టౌన్ సిఐ గోవింద్ రెడ్డి అన్నారు. సోమవారం ఎస్పీ అశోక్ కుమార్ పిలుపుమేరకు డిఎస్పి భావన పర్యవేక్షణలో శ్రీవిద్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓ యువత మేలుకో అని కార్యక్రమాన్ని సిఐ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు కళ జాగృతి బృందం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కళాశాల విద్యార్థులు గంజాయి వివిధ మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారన్నారు. వీటి వాడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. జీవితాలు అంధకారం అవుతాయని వారి తల్లిదండ్రులకు బాధను మిగులుస్తుందని తెలిపారు. ఈ వయసులో చదువు,క్రమశిక్షణతో పాటు ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలన్నారు. విద్యార్థులు తాత్కాలిక ఆనందం కోసం స్నేహితులతో మత్తు పదార్థాలకు అలవాటు వద్దని పిలుపునిచ్చారు.3 టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని సరైన మార్గంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో అమ్మాయిలకు రక్షణగా శక్తి యాప్ ను వినియోగించాలన్నారు ఈ సందర్భంగా పోలీసు కళా జాగృతి బృందం ప్రదర్శించిన నాటకాలు, నృత్యాల ద్వారా మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో శ్రీవిద్య కళాశాల డైరెక్టర్ ఎం రామ్మోహన్,శారద జూనియర్ కాలేజీ కరపాండెంట్ సురేష్ బాబు, కళా జాగృతి ఎస్ఐ సుబ్రహ్మణ్యం,టీమ్ లీడర్ నరసయ్య, కమలాకర్, ఉదయ్, మహేష్ బాబు, సుశీల,మధు పాల్గొన్నారు.

## రెడ్డి సేవా సంఘం వారి సహకారంతో అన్నప్రసాద వితరణ



**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 28 ప్రభాతవార్త :**
స్థానిక అగస్త్యేశ్వరాలయంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద సేవ ఈ సోమవారం రెడ్డి సేవా సంఘం సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 500 మంది ప్రజలు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు, రెడ్డి సేవా సంఘం ఉపాధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సేవా సభ్యులు చేసే సేవా కార్యక్రమాలతో పాటు ప్రతి నెల 4వ సోమవారం శివోహం అన్నప్రసాద సేవలో భాగస్వామ్యం కానున్నారని తెలిపారు. వారి సేవా నిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, రెడ్డి సేవా సంఘం సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, కాశీ ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



మాజీ మంత్రిని కలసిని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి

**పీలేరు , జూలై 28 ప్రభాతవార్త:**
రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పీలేరు మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి సోమవారం తిరుపతిలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్రెడ్డి రాజమండ్రి సబ్ జైల్లో ఉన్నందున ఎంపీ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి. సుబ్బారెడ్డి, మంచూరి మధుసూదన్ రెడ్డి. నరసింహులు శెట్టి పాల్గొన్నారు.

## వ్యభిచారం కేసులో

# 7 సంవత్సరాలు జైలుశిక్ష

**ప్రొద్దుటూరు క్రైం, జులై 28, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పీఎస్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న షేక్ హసీనా అలియాస్ బీబీకి 7 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు రూ.12వేలు జరిమానా విధిస్తూ సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ షేక్ ఫైజున్నిసా సోమవారం తీర్పు ఇచ్చారు. సుమారు 10 సంవత్సరాల క్రితం ప్రొద్దుటూరు వన్ టౌన్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తనకు రాబడిన కచ్చితమైన సమాచారంతో దాడులు నిర్వహించి బీబీ మరియు 2వ ముద్దాయి విటుడు ఇల్లూరు మల్లికార్జునరెడ్డిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఆ కేసులో సోమవారం బీబీకి 7 సంవత్సరాలు జైలు శిక్ష, జరిమానా విధించడం జరిగింది. విటుడు మల్లికార్జునను విడుదల చేయడం జరిగింది.

## సిపిఐ జిల్లా సమితి సభ్యురాలుగా కామ్రేడ్ బొంత విజయమ్మ

**బద్వేల్ అర్బన్, జూలై 28, ప్రభాత వార్త**
బద్వేలులో జరిగిన కడప జిల్లా సిపిఐ మహాసభలు లో జిల్లా సమితి సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ,మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి కామ్రేడ్ విజయ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తను పై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని మహిళా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడతానని ఎక్కడ మహిళలపై అఘాయిత్యాలో జరిగిన ముందుండి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని ఆమె పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్యకు,జిల్లా కార్యదర్శి గాలి చంద్రకు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ కు, బద్వేల్ పట్టణ కార్యదర్శి బాల ఓబయ్యకు, జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రూపాయి లబ్ధి పొందినట్లు నిరూపిస్తే

# రాజకీయ సన్యాసం చేస్తా

**పులివెందుల,జూలై28,ప్రభాత వార్త:**



స్థానిక సంస్థలు ఎన్నికల్లో నేను వైయస్ వివేకానంద రెడ్డికి ఓటేశానని ఎవరైనా నేను ఓటు వేయలేదని రుజువు చేసిన, తెదేపా వారి నుంచి ఒక్క రూపాయి లబ్ధి పొందినట్లు కూడా నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ అన్నారు. పట్టణంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెదేప నాయకులు మహబూబ్ బాషా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి నాపై చేసిన నిందలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. నాకు జ్ఞాపకం వచ్చినప్పటి నుంచి వయస్ కుటుంబ సభ్యుల ప్రాతినిధ్య పార్టీలకే నమ్మిన కార్యకర్తగా క్రమశిక్షణ వ్యక్తిగా పనిచేస్తున్నానన్నారు. 2016లో వడ్డెర సంఘ అధ్యక్షునిగా ఉన్న సమయంలో మల్లికార్జున్ రెడ్డి నన్ను ముద్దనూరు గెస్ట్ హౌస్ లో ఉన్న ఆదినారాయణ రెడ్డి వద్దకు పిలుచుకు పోయింది వాస్తవమేనని నేను రిజిస్టర్ చేయించిన 50 వడ్డెర సంఘాలకి లోన్లు మంజూరు చేయాలని అడిగామని అప్పుడు కూడా పార్టీలోకి రమ్మని ఆహ్వానిస్తే రానని తెగేసి చెప్పానన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా నేను ఓటు వేస్తే 20 లక్షలు నగదు ఒక డైరెక్టర్ పదవి ఇస్తానని ఆఫర్ చేశారని కానీ నా ఆత్మ అభిమానాన్ని చంపుకోలేక నేను ఆ పని చేయనని చెప్పానన్నారు. నేను ఒక్క రూపాయి తెదేపా వారి ద్వారా లబ్ధి పొందానని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానన్నారు. అవినాష్ రెడ్డిని గాని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గాని నేను ఏదైనా చెడుగా అనలేదని నాకు వారు ఎంతో సహాయం చేశారని ఎన్నో పనులు ఇచ్చి నా ఎదుగుదలకు వారు సహకరించారని వారు నాకు ఎంత చేశారో నాకు తెలుసని వారి వలనే నేను రెండు సంవత్సరాల పాటు పది రూపాయలకు భోజనం పెట్టగలిగా అన్నారు. టిడిపి వాళ్ళు నా పైన చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తాననీ సవాల్ విసిరారు.

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు

**సుండుపల్లి, జులై 28, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని జనార్దన్ రెడ్డి నగర్ కు చెందిన షేక్ సమీరా (19) అదృశ్యంపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. షేక్ సమీరా ఆదివారం సాయంత్రం నుండి కనబడలేదని తల్లి నూర్జహాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## మార్గదర్శకాలకు తూట్లు పొడుస్తున్న ఉపాధి సిబ్బంది

**పీలేరు జూలై 28 ప్రభాతవార్త :**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగే పనులలో అవినీతి, అక్రమాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు రూపొందించి వాటిని అమలు చేయాలని ఆదేశాలున్నా, పనులు వద్ద రెండు పూటలా ఫోటోలు తీసి, ఆ ఫోటోలను గ్రామపంచాయతీ కార్యదర్శి తనిఖీ చేసి, తదుపరి ఎంపిడిఓ కు రిపోర్ట్ సమర్పించి, ఆ మండల పరిధిలోని ఫోటోలలో 20శాతం పరిశీలించి జిల్లా అధికారులకు సమర్పించాలన్నారు. వీటిలో ఎలాంటి అవకతవకలు జరిగిన సదరు పంచాయతీ కార్యదర్శి, మండల ప్రజాపరిషత్ అధికారి పైన కఠిన చర్యలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం సూచించిందని, వాటినే తుంగలో తొక్కి,కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలలోని లొసుగులును తెలుసుకున్న అధికారులు, ఎన్.ఎం. ఎం. ఎస్. యాప్ లోకి రాని పనులు, రెండు పూటలా ఫోటోలు తీయని పనులు, కందకాలు, ఫారం ఫాండ్స్ మొదలగు మిగిలిన ఇతరిత్రా పనులు, ముందు చేసిన పాత పనులకే కొత్తగా నగిషీ చేస్తూ ఉపాధి సిబ్బంది ముమ్మురంగా చేస్తున్నట్లు, సంబంధం లేని, ఈ యాప్ పరిధిలోనికి రాని పనులనే తెలివిగా ఎంచుకొని అందిన కాడికి అందినంత దోచుకుంటున్నట్లు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు వెలువడిన వెంటనే ఎన్.ఎం. ఎం.ఎస్. యాప్ పరిధిలో లేని పనులు వెను వెంటనే నిలుపుదల చేసి అవినీతి అక్రమ సంపాదన కొరకు దొంగ దారిలో భాగంగా పనులు ఎంపిక ఎన్నిక చేసుకొని విరివిగా చేస్తున్నారన్నారు. గతంలో జరిగిన 18 వ సామాజిక తనిఖీ బృందం వారికి అనేక విధాలుగా వివిధ రకాల దిన పత్రికలలో ప్రకటనలతో, విన్నపాల ద్వారా నిబంధనల ప్రకారం,అవినీతి జరిగిన పనులలో నీతి, నిజాయితీగా, పారదర్శకంగా తనిఖీ చేయాలని, అవినీతి పనులు చేసిన, పనులు యొక్క గుర్తింపు సంఖ్యను, యంత్రాలతో చేసిన పనుల ఫోటోలును వారికి సమర్పించినా, 18వ సామాజిక బృందం వారు ప్రజల కన్నుగప్పి వారి యొక్క షెడ్యూల్ గాని,గ్రామాలకు ఎప్పుడు వెళతారో అన్న విషయాలు తెలియకుండా, గుట్ట చప్పుడు కాకుండా తనిఖీలు నిర్వహించినారన్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి జిల్లా అధికారులు మేల్కొని ప్రభుత్వ ప్రజాధనాన్ని పక్కదారి పట్టకుండా పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పనులను సందర్శించి, అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై మరియు గుత్తేదారులపై చట్టపరంగానూ, శాఖ పరంగాను చర్యలు తీసుకొని, రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా నిధులను రికవరీ చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను మద్దిరాళ్ళ మల్లికార్జున సమాచార హక్కు చట్టం అధ్యక్షులు కోరడమైనది.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా

## నాణ్యమైన పరిష్కారం చూపాలి..!..

**కడప కలెక్టరేట్, జులై 28: ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.



## బురుజుపల్లి నేరేడు కొండ్రాయ ఆలయంగా గుర్తించండి

**తంబళ్లపల్లె జూలై 28 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పంచాయితీ బురుజుపల్లిలో నూతనంగా నిర్మించిన నేరేడు కొండ్రాయుడి ఆలయంగా గుర్తించాలని గ్రామస్తులు తాసిల్దారు శ్రీనివాసులకు వినతి పత్రం ఇచ్చారు. సోమవారం నేరేడు కొండ్రాయ స్వామి ట్రస్ట్ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ నేరేడు కొండ పై వెలసిన మూల విరాట్ నేరేడు కొండ్రాయుడి ఆలయం అంశంగా బురుజు పల్లి సమీపంలో బాలయ్య కుంట రమణయ్య స్థలం విరాళంగా ఇవ్వడంతో పాటు వందలాది మంది భక్తులు దాతలుగా నూతన ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఈ ఆలయంలో నేరేడు కొండ్రా యుడికి పూజారిని ఏర్పాటు చేసి నిత్య పూజలు జరుగుతున్నట్లు చెప్పారు. ఆలయ నిర్మాణం, స్థలం, చందాల సేకరణ నేరేడు కొండ్రాయుడి పేరుతోనే ఉన్నట్లు రుజువులు చూపించారు. అలాంటి దేవదేవుని ఆలయాన్ని విభజించి చూడడం సమంజసం కాదన్నారు. మా అందరికీ కొండపై వెలసిన మూలవిరాట్ నేరేడు కొండ్రాయుడు ఆరాధ్య దైవం, ఇలవేల్పుగానే కొలుచుకుంటున్నట్లు చెప్పారు. సుదూర కొండ ప్రాంతంలో ఉన్న దేవుడికి మొదటి ప్రాధాన్యత తోబాటు ప్రతిరోజు గ్రామ సమీపంలోని ఆలయంలో నిత్యం పూజలతో పాటు భక్తుల భజనలకు సౌకర్యంగా ఉంటుందని అందరి ఆమోదంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఈ ఆలయానికి నేరేడు కొండ్రాయుని ఆలయంగా గుర్తింపు ఇవ్వాలని తాసిల్దార్ ను కోరినట్లు తెలిపారు. ఈ విషయమై తాసిల్దార్ శ్రీనివాసులు స్పందిస్తూ ఇరువర్గాల ఫిర్యాదులను త్వరలో క్షేత్రస్థాయిలో సందర్శించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కుక్కరాజుపల్లెలో సుపరిపాలనకు తొలి అడుగు.

**తంబళ్లపల్లె జూలై 28 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండలం కుక్క రాజు పల్లి లో తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటా ప్రచార కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసి ధర్నాయుడు హాజరై గ్రామంలో ఇంటింటికి తిరిగి ఏడాది కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ప్రజలు సైతం కూటమి పాలనలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు సకాలంలో అందుతున్నాయని తంబళ్లపల్లె అభివృద్ధికి జయ చంద్రారెడ్డి చేస్తున్న కృషిని సైతం అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బిసి కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గురునాథ్ రెడ్డి, బావాజీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాబా తొలగింపుకు ఎలాంటి సంబంధం లేదు

**ప్రొద్దుటూరు జూలై 28 ప్రభాతవార్త**



దువ్వూరు మండలం ఇడమడక గ్రామ సమీపంలో కెసి కెనాల్ నీటిపారుదల శాఖకు చెందిన భూమిలో ఉన్న దాబాను అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు తొలగించారని ఆ తొలగింపులో తనకు ఎలాంటి సంబంధం లేదని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డిలు పత్రికా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మైదుకూరు ఎమ్మెల్యే వైసీపీకి చెందిన కార్యకర్తల తొలగించారన్న విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. ఆ దాబా నీటిపారుదల శాఖకు చెందిన భూమిలో ఉన్న కారణంగా ఇరిగేషన్ అధికారులు పలుమార్లు నోటీసులు యాజమాన్యాలకి ఇచ్చి అనంతరం దాబాను తొలగించారని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో వైసిపి నాయకులకు కూడా తాను సీఎం సహాయ నిధి కింద నిధులు మంజూరు చేపించామని తెలిపారు అలాంటి మాకు దాబాలను తొలగించే మనస్తత్వం లేదన్నారు. ఇలాంటి చిన్న చిన్న వాటికి ఎంపీ ఎమ్మెల్యేలు వచ్చి విమర్శలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. ఇప్పటికైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

## ఏపీ ఎన్జీజి వో ఎన్నికలు ఏకగ్రీవం..



**కడప కార్పొరేషన్ జూలై 28 ప్రభాతవార్త:**

ఏపీ ఎన్జీజివో కార్యాలయంలో సోమవారం కమలాపురం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించినట్లు ఏపీ ఎన్జీజి వో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవికుమార్ లు వెల్లడించారు. అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యవర్గము మూడేళ్లపాటు ఉంటుంది. పెండింగ్ డిఏలు, పిఆర్సి, సరెండర్ బిల్లులు, మెడికల్ డిపార్ట్మెంట్ ఎఫ్‌టిఏ బిల్లులు రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తారన్నారు. ఎన్నికల అధికారి నరేంద్ర, సహాయ ఎన్నికల అధికారి పోల్ రెడ్డి లు మాట్లాడుతూ కమలాపురం యూనిట్ కు 12 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేయడంతో.. ఎన్నికల అధికారి 12 స్థానాలకు పోటీ లేకుండా అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ప్రెసిడెంట్ గా కే.వెంకట రత్నం, సహా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఇ.వెంకటేశ్వర్లు, బి. కొండారెడ్డి, సి.వసంత, కె పవన్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యదర్శి వి.వెంకట సుబ్బయ్య, జాయింట్ సెక్రటరీలు గా వి.సాదిక్ షేరిఫ్, కె. నాగ మునిరెడ్డి, పి.ముని కృష్ణయ్య, కె. రెడ్డి తులసి, కోశాధికారి కె.లక్ష్మయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రీనివాసులు, బాల పుల్లయ్య సీటీ అధ్యక్షులు చిన్నయ్య, పద్మనాభం, యన్ జి జి వో నాయకులు నాగలక్ష్మీరెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష

**మదనపల్లి క్రైమ్ జూలై 28 ప్రభాతవార్త.**

హత్యాయత్నం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ మదనపల్లె ఏడిజె కోర్టు జడ్జి శ్రీలత సోమవారం తీర్పు నిచ్చారు . పుంగనూరు సీఐ సుబ్బారాయుడు, మదనపల్లె ఏపీపి జయ నారాయణరెడ్డి లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణం నక్కబండకు చెందిన తోటి రాజేష్(26) అదే ఊరికి చెందిన ఫరూక్ లు ఒకే అమ్మాయిని ప్రేమించారు. దీంతో ఇరువురు అమ్మాయి కోసం 2022లో ఘర్షణ పడ్డారు. ఆ సమయంలో రాజేష్ తన వద్ద ఉన్న కత్తితో ఫరూక్ ను పొడిచి హత్యా యత్నానికి పాల్పడడంతో అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేసి రాజేష్ ను అరెస్ట్ చేశాడు. ఈ కేసును మదనపల్లె 7వ ఏడిజే కోర్టు పూర్వాపరాలని విచారించి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో పదేళ్ల జైలు శిక్ష, రూ.30,000జరిమాన విధిస్తూ తీర్పు నిచ్చారు.



## బాబూ కాలనీలో పోలీసుల కార్డెన్ సర్చ్

**మదనపల్లి క్రైమ్ జూలై 28 ప్రభాతవార్త.**



మదనపల్లె బాబూ కాలనీలో సోమవారం పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో డిఎస్పీ మహేంద్ర డివిజన్ లోని సీఐ, ఎస్ఐలు మరియు పోలీస్, ఎస్టియఫ్ బృందాలతో ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. బయట వ్యక్తులు, అనుమానితులు, రికార్డులు లేని వాహనాలను పెద్ద ఎత్తున పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ. సారా, గంజాయి ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీస్ బృందాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించామన్నారు. రికార్డు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో తరచూ ఇలాంటి కార్డెన్ సెర్చ్ నిర్వహించి ఆసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోట వేయడానికి కృషి చేస్తామన్నారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సిఐలు ఎరిసావల్లి, రామచంద్ర, కళా వెంకటరమణ, ఎస్సైలు పాల్గొన్నారు.

## ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా జనరల్ సెక్రటరీగా సురేష్ బాబు



**బద్వేల్ అర్బన్ ,జూలై 28 ప్రభాతవార్త**

ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ కడప జిల్లా జనరల్ సెక్రటరీ గా బద్వేల్ కు చెందిన బచ్చల. సురేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సంస్థ చైర్మన్ డా! సాయి రమేష్ ఐడెంటిటీ కార్డ్, అపాయింట్మెంట్ లెటర్, మెంబర్షిప్ సర్టిఫికెట్ ను జిల్లా చైర్మన్ కిషోర్ చేతుల మీదుగా బచ్చల సురేష్ బాబు కు అందించినట్లు తెలిపారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ తనను కడప జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నుకొన్న నేషనల్ చైర్మన్ డా!!సాయి రమేష్ కు, స్టేట్ కోఆర్డినేటర్ మద్దెల. సురేష్ బాబు కు, డిస్ట్రిక్ట్ వైస్ చైర్మన్ సి. వి. సుబ్బారెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు మోసపోకుండా ఏదైనా వస్తువును కొనడానికి ముందు జాగ్రత్తలు పాటించాలని, టీవి లలో యాడ్ లు నమ్మి మోసపోకూడదని, ఒకవేళ మోసపోతే ఎలా కన్స్యూమర్ ఫోరమ్ లో కేస్ వేయాలి, ఇవ్వన్నీ ప్రతి కళాశాలకు వెళ్లి విద్యార్థుల కు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి క్లుప్తంగా వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఉమామహేశ్వర్ రావ్, కోట. సుబ్బారావు, చలపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ చేయాలని భారీ ర్యాలీ

**ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని సబ్ కలెక్టర్కు వినతి**



రాజంపేటలో భారీ ర్యాలీలో పాల్గొన్న యానాదులు

**రాజంపేట, జూలై 28 ప్రభాతవార్త**

వర్గీకరణతోనే యానాదులకు న్యాయం జరుగుతుందని యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు చిన్న పెంచలయ్య యానాది అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పులి శివశంకర్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించారు. రాజంపేట పాత బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ యానాదుల సంస్కృతి, సాంప్రదాయాకు ప్రతిబించేలా నృత్యాలు చేస్తూ పాల్గొన్నారు .అనంతరం ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు న్యాయం చేయాలని కోరుతూ యానాది రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నైడియాదేవికు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కల్లూరు చిన్న పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు పది లక్షల మంది యానాదులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో గిరిజన తెగలలో అత్యధిక జనాభాగా ఉన్న యానాదులు నేటికీ అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారన్నారు. ఎస్. సి వర్గీకరణ లాగే ఎస్టి వర్గీకరణ కూడా చేసి యానాదులకు అందవలసిన ప్రభుత్వ ఫలాలు వారికే అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు బాపట్ల బ్రహ్మయ్య ,ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవ్వూరి సుబ్బారావు, పొన్నూరు అంకమ్మరావు, మలికి చెంచయ్య ,కొమరగిరి మాల్యాద్రి ,మల్లికార్జునరావు ,దుర్గాప్రసాద్, శ్రీనివాసులు ,మహిళా నాయకురాలు చంబేటి ఉష అన్నమయ్య జిల్లా జనరల్ సెక్రటరీ జలకం శివయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి నీలం అంకమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు ,వెలుగు సుధాకర్ , తిరుమలశెట్టి చలపతి, సికోలు బాలాజీ ,మేకల వెంకటరమణ, పులి విశ్వనాథ్ మేకల వెంకటసుబ్బయ్య, చలం వెంకటరమణ, పాలంకోట నాగరాజు, ఒంటేల మనోహర్ అల్లం నరసింహులు, కానూరు రుక్మిణమ్మ, యల్లంపల్లి అంకమ్మ, ఉమ్మడి సుబ్రహ్మణ్యం, యానాది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రి స్థలం అన్యాక్రాంతంపై విచారణ చేపట్టండి

**సిద్ధవటం జూలై 28 ప్రభాతవార్త.**



మండలంలోని మాధవరం, గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలాన్ని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని సోమవారం మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ సోమవారం మాట్లాడుతూ మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలం సుమారు 5 ఎకరాలు పైబడి ఉందని కొంతమంది స్థలాన్ని అన్యాక్రాంతం చేశారని సర్వే నెంబర్ 425 /1 శాఖరాజు పల్లి రెవిన్యూ పొలంలో హద్దులు ఏర్పాటు చేసి స్థలాన్ని నిర్ధారణ చేయాలని ఫిర్యాదు చేశామని రెండు ఎకరాలు స్థలంలో పీహెచ్ నిర్మాణం చేసి మిగతా స్థలం ఖాళీగా ఉందని కొంతమంది ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసి ఆసుపత్రి డెవలప్మెంట్ లేకుండా చేశారని స్థల నిర్ధారణ చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిద్ధవటం మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డెవలప్మెంట్ చైర్మన్ సామ శ్రీనివాసులు, టిడిపి నేత బొడిచెర్ల శ్రీనివాసులు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మతాలకు అతీతంగా నాగుల చవితి వేడుకలు

**ముద్దనూరు. జూలై 28. ప్రభాతవార్త:**



హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యత ఏర్పరచుకున్న వేడుకలలో నాగుల చవితి పండుగ ఒకటి. సోమవారం నాగుల చవితి వేడుక సందర్భంగా మండల పరిధిలో ప్రజలు మతాలకు అతీతంగా నాగులచవితి పండుగను ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శివాలయం, వనంలో, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోనున్న పుట్టల దగ్గర కులమతాలకు భేదం లేకుండా ముస్లిం భక్తులు కూడా పూజా కార్యక్రమాలను చేపట్టి భక్తులు అనంతరం పుట్టకు పాలు పోసి నువ్వుల పిండి సన్నీ పిండి, పెసరపప్పు పంపిణీ చేశారు.

## భూ సమస్యల పరిష్కరించాలని తహసిల్దార్ వినతి

**పీలేరు జూలై 28 ప్రభాతవార్త:**



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నియోజకవర్గంలో కలికిరిలో సోమవారం తహసిల్దార్ హరికుమార్‌ని మర్యాద పూర్వ కంగా కలిసిన మాల మహానాడు నాయకులు, అనంతరం భూ సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రము అందజేసిన నాయకులు, వెంటనే స్పందించిన తహసిల్దార్ దళితుల సమస్యలు భూ సమస్యలు పరిష్కరించి దళితులకు కచ్చితంగా న్యాయం చేస్తానని తెలియజేశారు . తహసిల్దార్ కు మహానాడు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి వి హరి ,రాష్ట్ర కార్యదర్శి యమలా చంద్రయ్య జిల్లా ఉపాధ్యక్షులు గూండా మనోహర మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

**రామసముద్రం, జులై 28,ప్రభాతవార్త**



మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారం ఎంపీడీవో గపూర్ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సంబంధిత గ్రామపంచాయతీలలో సమస్యలు ఉన్న వారిని గుర్తించి తెలుసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. అలాగే గ్రామపంచాయతీలలో నీటి సమస్యలు ఉన్నవారు ఆర్డబ్ల్యూసీకు తమ సమస్యలను తెలియజేయాలన్నారు. గ్రామపంచాయతీలో గ్రీన్ అంబాసిడర్ లేకుంటే కొత్తవారిని నియమించుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలని అన్నారు. అలాగే ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని, రామసముద్రం, చెంబకూరు గ్రామపంచాయతీలలో వ్యాపారం చేసుకుంటున్న చికెన్ సెంటర్లు, హోటల్స్ ,చిల్లర బండ్లపైన పండ్ల వ్యాపారం చేయువారు అందరూ కలిసి చెత్తాచెదారాన్ని మూటల్లో వేసి రోడ్డు పక్కన వేయడం జరుగుతున్నదని, ఇంతకు మునుపు ఎన్నోసార్లు వారిని హెచ్చరించినా మరలా అదే విధంగా చెత్త చెదారాన్ని మూట సంచుల్లో వేసి రోడ్డు పక్కన వేయుచున్నారని, ప్రజలు ఆరోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నదని, అలా వేస్తున్న వారి పేరు తెలియజేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఐదుగురు పేకాటరాయిల్లు అరెస్టు.

**తొండూరు జూలై 28 ప్రభాతవార్త:**

మండలం తొండూరు గ్రామ పంచాయతీలో గల కోరవాని పల్లె గ్రామంలో ఓ ఇంటిలో జూదం ఆడుతుండగా తమకు తెలిసిన సమాచారం ప్రకారం వారి ఐదుగురుజూదరులను పట్టుకున్న కున్నామని ఎస్సై ఘన మద్దిలేటి మరియు కానిస్టేబుళ్ల వారి వద్ద నుంచి పేకాట ముక్కలను 7500 నగదును స్వాధీనం చేసుకొని స్టేషన్కు తరలించారు. ఎస్ఐని వివరణ కోరగా వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయటం జరిగిందని తెలిపారు.

## స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయకపోతే పోరాటం తప్పదు

**తొండూరు జూలై 28 ప్రభాతవార్త:**



స్మార్ట్ మీటర్లపేరుతో అంబానీ, ఆదాని అక్రమార్జనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ వైఖరి ప్రజా వ్యతిరేక విధానం అని స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు ఆరోపించారు. అధికారంలో లేనప్పుడు గత ప్రభుత్వం పైన చంద్రబాబు, లోకేష్ స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టండి పిలుపునిచ్చి ఇవాళ మోడీ ప్రభుత్వానికి, అంబానీ, అదానిలకు లొంగిపోయి రాజకీయ అవసరాల కోసం ప్రజలపైన కోట్ల రూపాయల భారాన్ని మోపుతున్నారని. మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాదు నగరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జరిగిన బషీర్బాగ్ పోరాటం వామపక్షాల, ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో మరొక్కసారి పునరావృతం అవుతుందని హెచ్చరించారు సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా నాయకులు ఈశ్వరయ్య, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి విధానాన్ని అరికట్టండి

**బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్**



నిరసన తెలుపుతున్న నాయకులు

**మదనపల్లె, జులై 28 ప్రభాతవార్త :**

పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి విధానాన్ని అరికట్టి, ప్రభుత్వ ఆసుపత్రిని ప్రక్షాలన చేయాలంటూ బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు (బివైఎస్) పునిత్ కోరారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద బహుజన యువసేన ఆధ్వర్యంలో ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ పట్టణంలో చాలా ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నిర్వహిస్తూ వైద్యం పేరుతో ప్రజలను దోపిడి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందన్నారు. అధికారులు ప్రైవేటు ఆసుపత్రుల వారితో కుమ్మకై ప్రజలను పీడిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెలితే సంబంధిత వ్యాధులకు గానూ వైద్యులు లేక వారు కూడా ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు కూడా ప్రైవేటు ఆసుపత్రులతో కుమ్మకై రోగులను పీడిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి విధానాన్ని అరికట్టి, ప్రభుత్వ ఆసుపత్రిని ప్రక్షాలన చేయకపోతే సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద శిబిరం ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు హరిక్రిష్ణ, జిలానిబాషా, శశికుమార్, వినయ్, సాయికిరణ్, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఎడ్యుకేషన్ జూలై 28 ప్రభాతవార్త :**



జగనన్న కాలనీ మౌలిక సదుపాయాలు కల్పించాలని RMPI రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య MCPI జిల్లా నాయకులు సిపి నాగేంద్ర ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు ప్రభుత్వ పేదవారి కోసం జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు కల్పించడం జరిగింది గత ప్రభుత్వాన్ని జగనన్న కాలనీ అభివృద్ధి చేయడంలో విఫ్లవం అయ్యింది ఇప్పుడున్నటువంటి కూటమి ప్రభుత్వము అయినా అక్కడ ఉన్నటువంటి ప్రజలను దృష్టిలో పెట్టుకొని మౌలిక సిదుపాయాలు కల్పించాలని రోడ్డు త్రాగునీరు విద్యుత్ సదుపాయం లేక తాగేదానికి నీళ్లు లేక అక్కడ ఉన్న ప్రజలు ట్యాంకర్లు పెట్టి బయట నుంచి తెప్పించుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు ఉన్నారు లైట్లు లేక స్కూల్ కి వెళ్లే పిల్లలు చదువుకోలేక ఏ పురుగు వచ్చి కొడుతుందో తెలియక వర్షం పడితే అక్కడ కాలు పెడితే జారిపడతారో తెలియక ఇబ్బందులు పడుతున్నారు ఈ మధ్యకాలంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలకు కిందపడి గాయాలైన పరిస్థితి కూడా ఉన్నాయి అక్కడి ప్రజలు దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇక్కడ మౌలిక సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు జగనన్న కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ కళ్యాణ మండపం ధారాదత్తం

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**



టీటీడీ కల్యాణ మండపాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నట్లు రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూల భాస్కర్ ఆరోపించారు. టిటిడి కళ్యాణమంటపాన్ని కాంట్రాక్టర్గా ఎవరో తీసుకుంటే, ముందు పక్క రూములు పెట్టుకోవడానికి పర్మిషన్ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. షామియానాలు, డెకరేషన్లు వెయ్యడానికి పర్మినెంట్గా కళ్యాణ మండపం వద్ద సిద్ధం చేసుకుని ఉంటే పేదవాడుగా వాళ్ళు చెప్పిన రేటుకు పెళ్లిళ్ల చేసుకోవలసి నటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. సొంతదిగా భావించి ముందు పక్క రూములకు పర్మిషన్ ఇస్తున్నారంటే ప్రభుత్వం ఉందా లేదా అని కూడా అడుగుతున్నామన్నారు. టిటిడి దీనిపైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మిట్స్‌లో ఫ్రీ ప్లేస్మెంట్ కనెక్ట్ కార్యక్రమం



**కురబలకోట జూలై 28 ప్రభాతవార్త**

మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) డీమ్డ్ యూనివర్సిటీ నందు ప్లేసిమెంట్ అండ్ ట్రేనినింగ్ విభాగము వారు బి.టెక్ మరియు ఏం.టెక్ చివరి సంవత్సర విద్యార్థులకు టెక్నాలజీ మరియు ప్రొఫెషనల్ సేవలలో ప్రపంచ అగ్రగామి అయిన కాగ్నిజెంట్ రిక్రూట్మెంట్ బృందంచే ఆన్ క్యాంపస్ ప్రీప్లేస్మెంట్ కనెక్ట్ కార్యకమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాఘవేంద్ర కులకర్ణి, గ్లోబల్ డెలివరీ పార్టనర్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ మరియు జితేందర్ సింగ్, హెచ్ ఆర్ సీనియర్ మేనేజర్, కాగ్నిజెంట్ క్యాంపస్ రిక్రూట్మెంట్ వారు పాల్గొన్నారు. కార్యక్రమం లో రాఘవేంద్ర కులకర్ణి మాట్లాడుతూ ఉద్భవిస్తున్న పరిశ్రమ ధోరణులు, డిజిటల్ పరివర్తనలో ఆవిష్కరణ పాత్ర మరియు భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న కెరీర్‌ను నిర్మించడానికి విద్యార్థులకు అవసరమైన ముఖ్యమైన నైపుణ్యాల గురించి విలువైన అంతర్దృష్టులను విద్యార్థుల తో పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో జితేందర్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆన్లైన్ టెస్ట్ పై కావలసిన అవగాహన తో పాటు సేల్స్ ఫోర్స్ సర్వీస్ నౌ మరియు జావా పై పట్టు ఉండాలని విద్యార్థులతో అన్నారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్ లో మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులు కాగ్నిజెంట్ బృందంతో నేరుగా చర్చించడానికి వీలు కల్పించింది, కంపెనీ పని సంస్కృతి మరియు కెరీర్ వృద్ధి అవకాశాలపై వారి అవగాహనను పెంచింది అని ప్లేసిమెంట్ హెడ్ వేణు చౌదరి అన్నారు. యువ ప్రతిభను శక్తివంతం చేయడంలో నిరంతర సహకారం మరియు మద్దతు ఇచ్చినందుకు కాగ్నిజెంట్ నియామక బృందానికి యూనివర్సిటీ యాజమాన్యం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సమస్యలపై న్యాయం చేయండి

**పిజిఆర్ఎస్‌లో సబ్‌కలెక్టర్‌కు వినతి**



సబ్‌కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జులై 28 ప్రభాతవార్త :**

భూ సమస్యలపై న్యాయం చేయాలంటూ పలువురు సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్‌కు పిజిఆర్ఎస్‌లో విన్నవించుకొన్నారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో పలువురు పలు సమస్యలపై సబ్‌కలెక్టర్‌కు అర్జీల రూపంలో విన్నవించారు. ప్రధానంగా భూ సమస్యలు, సంక్షేమ పథకాలపై విన్నవించడం జరిగింది. బహుజన యువసేన ఆధ్వర్యంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న దోపిడి విధానాన్ని అరికట్టాలని బివైఎస్ అధ్యక్షులు పునిత్ సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. అదే విధంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారిందని నివారణకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలు విన్నవించేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్యలను అర్జీల రూపంలో అదార్ కార్డును జిరాక్స్ జతచేసి విన్నవించాలన్నారు. సమస్యను బట్టి గడువులోపు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన ప్రధాన కార్యదర్శి

**మదనపల్లె, జులై 28 ప్రభాతవార్త :**



మాజీ మంత్రిని కలిసిన దృశ్యం

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున సోమవారం కలిశారు. ఆయన తన అనుచరులతో కలసి తిరుపతిలోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అరాచకాలు, కేసులకు సంబంధించి మాజీ మంత్రికి వివరించారు. ప్రధానంగా ఎస్‌టిలకు సంబంధించి కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎన్నికల్లో ఎస్‌టిలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు.

## ఆర్టీఓ కార్యాలయం ముందు ఏఐటియుసి ధర్నా

**మదనపల్లె, జులై 28 ప్రభాతవార్త :**



ధర్నా చేస్తున్న దృశ్యం

మదనపల్లె ఆర్టీఓ కార్యాలయం ముందు ఆటో వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, క్రిష్ణప్ప, ముభారక్‌ల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె ఆర్టీఓ కార్యాలయంలోనే వాహనాలకు ఎఫ్‌సి సేవలు కొనసాగించాలన్నారు. ఆటో రిజిస్ట్రేషన్ అడ్రస్ నుంచి 60కిలోమీటర్లు నడపాలని నిబంధనలు ఉన్నా 80కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయచోటికి ఎఫ్‌సి చేయడానికి వెళితే ఇబ్బందులు ఎదుర్కునే ప్రమాదం ఉందన్నారు. వాహనాల సౌకర్యార్థంగా మదనపల్లెలోనే ఎఫ్‌సి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల, రెడ్డప్ప, మస్తాన్, కరీముల్లా, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేజ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు జూలై 28 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ వేజా నర్సింగ్ హోమ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పేదలకు రోగులకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలువురు పేద మహిళలకు శ్రీ వేజ నర్సింగ్ హోమ్, వైద్యురాలు డాక్టర్ పి సువర్ణ కుటుంబ సభ్యులు ఉచితంగా మహిళలకు చీరలు పురుషులకు పంచేటవాలు పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 300 మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నరసింహారెడ్డి సేవలో మరువలేనివి




బద్వేలు అర్బన్, జూలై 28 ప్రభాతవార్త:
గౌతమ్ జూనియర్ కళాశాల మరియు సాయి చైతన్య హైస్కూల్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు పంగా నరసింహారెడ్డి 6 వ వర్ధంతి కార్యక్రమం విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహించారు. సోమవారం కరస్పాండెంట్ పంగా సౌజన్య లక్ష్మీ, యస్.బి.వి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వెంకట సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నరసింహారెడ్డి పలు విద్యాసంస్థలు ఏర్పాటుచేసి ఎంతో మంది విద్యాభివృద్ధికి కృషి చేసి వారు విద్యలో రాణించేలా సేవలందించారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించేలా ఈ విద్యాసంస్థలు ఇలాగే కొనసాగించి విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధిని పెంపొందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు సుధాకర్, ఇతర అధ్యాపకులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి ఆయన చేసిన సేవలు గురించి స్మరించుకున్నారు. అంతే కాకుండా ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంచడంతో పాటు పేద నిరాశ్రయులకు భోజనాలు అందించడం జరిగింది.

## వసతులు కల్పించలేమని చెప్పడం దుర్మార్గం

### రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు జూలై 28 ప్రభాతవార్త:



అక్రమంగా అరెస్టు చేసిన ఎంపీ మిథున్‌రెడ్డికి జైలులో ప్రజా ప్రతినిధికి కల్పించాల్సిన వసతులను కూడా కల్పించలేమని అధికారులు పేర్కొనడం దుర్మార్గమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మైనారిటీ నాయకులతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని స్వగృహంలో కలిశారు. కోర్టు సూచనలు, ఆదేశాలు ఉన్నప్పటికీ మూడుసార్లు లోకసభ సభ్యుడిగా ఎంపికైన మిథున్ రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్ సౌకర్యాలను కల్పించలేమని జైలు అధికారులు కోర్టుకు లేఖ ద్వారా తెలపడం సబబు కాదన్నారు. కాలం మారి అధికారం కోల్పోయినప్పుడు కూటమి పెద్దలు ఇంతకు మూడింతలు మూల్యం చెల్లించక తప్పదన్నారు. మైనారిటీ నాయకులు ఆబిద్, అమిన్ పీర్, సమీ,ఇమ్రాన్, జాకీర్ పాల్గొన్నారు.

## సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలు పుతున్న అమృత తేజ తదితరులు

కె.వి పల్లి, జూలై 28 ప్రభాతవార్త :
మండలంలోని క్యారంపల్లి పీహెచ్సీ పరిధిలో ఆదివారం సాయంత్రం, గ్యారంపల్లి పి.హెచ్.సి తాళం వేసి విధుల్లో నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇద్దరు యువకులు గాయాలతో చికిత్స కోసం గ్యారంపల్లి పి.హెచ్.సి కి వెల్లడం జరిగింది కానీ పి.హెచ్.సి కి తాళం వేసి ఉండటం చూసి ఇక్కడ హాస్పిటల్ అందుబాటులో ఉందో లేదో అనే ఆశ్చర్యానికి గురవడం జరిగింది వారు తెలియజేసినట్టు తెలిపారు. యువకులు పి.హెచ్.సి కి చేరిన అరగంట దాటిన తర్వాత సిబ్బంది హాస్పిటల్‌కు రావడం చాలా బాధాకరమన్నారు. సరైన సమయంలో అత్యవసర చికిత్స అందకపోవడం వల్ల ఎన్నో ప్రాణాలు పోవడం మనందరికీ తెలిసిన విషయమని గుర్తు చేశారు. వైద్య సిబ్బంది పి.హెచ్.సి పరిధిలో ఉండే విధంగా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున సంబంధిత వైద్య శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్యారంపల్లి పి.హెచ్.సి సిబ్బందిపై విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నియోజకవర్గ కార్యదర్శిగా టీఎల్ వెంకటేష్

పీలేరు జూలై 28 ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శిగా టీఎల్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సోమవారం పీలేరు సిపిఐ కార్యాలయంలో ప్రతినిధుల సమావేశం జరిగింది సమావేశంలో సిపిఐ పీలేరు నియోజకవర్గ నూతన కమిటీని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది పీలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా టిఎల్ వెంకటేష్ ను రెండవసారి ఎన్నుకోవడం జరిగింది ఆయనతోపాటు సహాయ కార్యదర్శిలుగా నరసింహులు ,పివి రమణ కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గ కార్యదర్శిగా రెండవసారి నన్ను ఎన్నుకున్న జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి విప్లవ అభినందనలు తెలియజేస్తూ నియోజకవర్గంలో పేద ప్రజల సమస్యల పైన నిరంతర పోరాటాలు సాగిస్తానన్నారు.

## బొప్పాయి గిట్టుబాటు ధర ఇవ్వాలంటూ ధర్నా

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద సోమవారం బొప్పాయి రైతులు, గిట్టుబాటు ధర కోసం సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్, ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, అనంతరం సబ్ కలెక్టర్ వైకోమ్ దేవికి వినతి పత్రం అందజేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో, దాదాపు 20 వేల ఎకరాల పైగా బొప్పాయి సాగు చేస్తున్నారని, రైతులు ఏడాది పాటు, దుక్కిలు, దున్ని ఎరువులు, వేసి, మందులు,కూలీలు, ట్రాన్స్పోర్ట్, ఖర్చులు విపరీతంగా పెరిగాయని, రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మొదటగా రైల్వే కోడూరులో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన, సేటులు, మధ్య దళారులు, సిండికేట్ఐ, రోజురోజుకి ధరలు తగ్గిస్తున్నారన్నారు. మొదటిసారి రెండు వారాల క్రితం, కిలో16 రూపాయలు, ధర పెట్టి, నేడు కిలో 13 రూపాయలు తగ్గించారని, తిరిగి సోమవారం కూడా ధర తగ్గిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని, బొప్పాయి పంటని మార్కెడు ద్వారా కనీసం ధర 25 రూపాయలు నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వీరి విజ్ఞప్తిపై సబ్ కలెక్టర్ స్పందించి, మార్కెటింగ్ అధికారులు, అర్టికల్చర్ అధికారులు, ఇండస్ట్రియల్ అధికారులతో, సమావేశమై, రెండు రోజుల్లో విషయం చెబుతానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్), జిల్లా నాయకులు పందికాళ్ళ మణి, రైతు నాయకులు, మద్దిన కోటయ్య నాయుడు. డి, గిరిబాబు రాజు, ముద్దా పెంచల్ రెడ్డి, తుంగా శివకృష్ణ చౌదరి, మన్నూరు. విశ్వనాథరెడ్డి, ఈర్ల.ఈశ్వరయ్య, శివారెడ్డి, నాని, రవిరాజు, వి రాజా, చింజి సుబ్రమణ్యం, కొండల సాయిబాబు, వై.ఆది నారాయణ, అధిక సంఖ్యలో రైతుల పాల్గొన్నారు.

## రూ.1.70 కోట్లతో

## ఓరంపాడు గాదెల రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు నిర్మాణం పరిశీలిస్తున్న కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

రాజంపేట, జూలై 28 ప్రభాతవార్త
ఓబులవారిపల్లె మండలంలో 1.70 కోట్లతో చిన్న ఓరుంపాడు నుంచి గాదెల కొత్తపల్లి సబ్స్టేషన్ వరకు డబుల్ రోడ్ నిర్మాణం పనులను పరిశీలించిన రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జ్,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆదివారం పరిశీలించారు.డబుల్ రోడ్ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, నాణ్యత విషయంలో రాజీవద్దని అధికారులకు సూచించారు. రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధిలో మరి కొన్ని ముఖ్యమైన పనులు త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.అదే విధంగా అనంతరాజుపేట నుండి తూర్పుపల్లి సివిల్ రోడ్‌కి కనెక్ట్ చేసే మార్గాన్ని కూడా అభివృద్ధి చేయనున్నారు. ఈరోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు లభించనున్నాయని, గ్రామీణ ప్రాంతాల రహదారి కనెక్టివిటీ పెరగడం ద్వారా అభివృద్ధికి దారితీసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రూపానంద్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా కావిల్ల పండగ మహోత్సవం



రామసముద్రం జులై 28 ప్రభాతవార్త
మండలంలో ని పెద్దకురపల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం భక్తిశ్రద్ధలతో కావిల్ల పండగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కావల్లు సమర్పించే భక్తులు ఉపవాస దీక్షలతో ఉదయమే గుంతలపేట ఆంజనేయస్వామి ఆలయం దగ్గరకి వెళ్లి డ్రమ్స్ వాయిద్యాలతో వేద మంత్రాలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి. పసుపు వస్త్రాలు ధరించి కావిల్లును పూజించి వాయిద్యాల నడుమ హరోం హర హరోం హర వేల్ మురుగన్ అంటూ స్వామి వారిని దీక్షలతో పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామదేవత మారెమ్మ, మహాగణపతి శ్రీ వీరాంజనేయ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధుల్లో కావిళ్లతో ఊరేగింపు చేశారు. గ్రామంలోని గ్రామస్తులు కావిల్లకు పూజలుచేసి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తమిళనాడులోని తిరుత్తనిలో వెలిసిన సుబ్రహ్మణ్యం స్వామి కొండకు బయలుదేరి వెళ్లి అక్కడ స్వామివారికి కావిల్లు సమర్పించి ముడుపులు చెల్లిస్తారు.కావిల్ల మహోత్సవం వేడుకను చూసేందుకు బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరదను కలిసిన జనసేన నాయకులు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 28 ప్రభాతవార్త :



ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని సోమవారం రాధా నగర్‌లోని ఆయన నివాసంలో జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ మర్యాదపూర్వకంగా. పెద్దాయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతముగా ఉండాలని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో జనసైనికులు హరీష్, కేశవ్, నాగరాజు తదితరులు కలిసినారు.

## డబ్బు స్వాధీనం చేసుకోవడమే కాదు.. లంచం అడిగినట్లు రుజువు చేయాల్సిందే

(అవినీతి నిరోధక చట్టంపై సుప్రీం కోర్టు స్పష్టీకరణ)

బద్వేలు లీగల్, జూలై 28 ప్రభాతవార్త :
అవినీతి నిరోధక చట్టం-1988 లోని సెక్షన్-20 క్రింద నేరం మోపడానికి కేవలం కళంకిత పైకమును స్వాధీనం చేసుకోవడం మాత్రమే సరిపోదని డిమాండు, అంగీకారం, రికవరీ అనే ఘటనల క్రమాన్ని నిర్ధారించక తప్పదని సుప్రీం కోర్టు ఓ కేసులో సుస్పష్టం చేసింది. వివరాలలోకి వెళితే... కుల ధృవీకరణ పత్రాన్ని జారీ చేయడానికి పాఠశాల ఉపాధ్యాయుడి నుండి 1500 రూపాయలు లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగిని న్యాయమూర్తులు పంకజ్ మిట్టల్, అహ్సనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం సదరు ఉద్యోగిని నిర్దోషిగా ప్రకటిస్తూ కళంకిత సొమ్మును అంగీకరించడం, స్వాధీనం చేసుకోవడం అనేవి నిరూపించబడినప్పటికీ డిమాండ్ అంశం నిర్ధారణ కాలేదని అభిప్రాయపడింది. "హై కోర్టు చేసిన ఈ పరిశీలన సరైనదే, ఎందుకంటే ప్రస్తుత సందర్భంలో పైకము చేతులు మారినప్పటికీ అది డిమాండ్‌కు అనుగుణంగా జరిగిందని భావించలేమని, ఎందుకంటే చట్ట ప్రకారం డిమాండు, అంగీకారం మరియు రికవరీ అనే ఘటనల క్రమం పూర్తి కావాలని, కేసులో డిమాండ్ అనేది అనుమానాస్పదంగా ఉన్నపుడు చెల్లింపు మరియు రికవరీ అనే రెండు ఇతర అంశాలు నిర్ధారించబడినప్పటికిన్నీ ఈ ప్రక్రియ పూర్తయినట్లు కాదు" అని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. కుల ధృవీకరణ పత్రం అందించడానికి పిర్యాదుదారైన ఓ ఉపాధ్యాయుడి నుండి లంచం డిమాండ్ చేసినట్లు ప్రతివాదిపై ఆరోపణలున్నాయి. వలపన్ని ప్రతివాది నుండి కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిగత రుణం తిరిగి చెల్లించేందుకు ఆ డబ్బు ఇచ్చారని ప్రతివాది తన పిటీషన్‌లో పేర్కొన్నాడు. ట్రయల్ కోర్టు అతన్ని దోషిగా నిర్ధారించింది. కానీ హై కోర్టు పిర్యాదుదారు యొక్క విశ్వసనీయత, డిమాండు, రుజువును అనుమానిస్తూ అతన్ని దోషిగా ప్రకటించింది. హై కోర్టు నిర్ణయాన్ని ధృవీకరిస్తూ డిమాండును అంగీకారానికి అనుసంధానించే సంఘటనల గొలుసు వరుసను ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోతే కళంకిత పైకము స్వాధీనం మాత్రమే నిందితున్ని దోషిగా నిర్ధారించడానికి సరిపోదని సుప్రీం కోర్టు గట్టిగా నొక్కి చెప్పింది. డిమాండ్ అనేది అనుమానాస్పదంగా ఉన్నందున ప్రాసిక్యూషన్ కేసును త్రిప్పికొట్టవలసిన భారాన్ని నిందితునిపై మోపకపోవడం సముచితమని కోర్టు అభిప్రాయపడింది. పైన పేర్కొన్న అంశాల ప్రకారం అవినీతి నిరోధక కేసుల్లో డబ్బు స్వాధీనం చేసుకోవడం ఒక్కటే సరిపోదని, లంచం అడిగినట్లు రుజువు చూపించాల్సిందే అని సదరు అప్పీలును కొట్టివేసి సదరు ఉద్యోగిని నిర్దోషిగా విడుదల చేయడాన్ని కూడా సుప్రీం కోర్టు సమర్థిస్తూ తే.19-5-2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (స్టేట్ ఆఫ్ లోకాయుక్త పోలీసు, దావణగెరె ఎదిరి సి.బి.నాగరాజ్, క్రిమినల్ అప్పీల్ నెం.1157/2015)

## అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

మదనపల్లె, జులై 28 ప్రభాతవార్త :



ఇంటింటా కార్యక్రమంలో ఎమ్మెల్యే

అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం రూరల్ మండలంలోని బసినికొండ నందు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు ఇంటింటా అవగాహన కల్పించారు. అనంతరం బసినికొండలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని కదిరిరోడ్డు టిప్పుసుల్తాన్ మైదానం వద్ద రూ.1.72కోట్లతో మంజూరైన మురగునీటి కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎన్నో ఏళ్ళుగా మురుగునీటితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ కాలువ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాస్ ఉపాధ్యాయులు విద్యావిదానంపై సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వాల్మీకులు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వాల్మీకి ధర్మసమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు విన్నవించారు. పట్టణంలోని సాయిచిత్ర థియేటర్ వెనుక పెద్దతోపు నందు మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ.30లక్షలతో వైదికభవన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టిడిపి నాయకులు నవీన్‌చౌదరి, బాలుస్వామి, రఫి, జేసిబి వేణు, జేసిబి మధు, బెల్లె రెడ్డిప్రసాద్, కాలం రఘుపతినాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు నాగుల పంచమి

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



నాగుల పంచమి హిందూ పండుగ, శ్రావణ మాసం లో శుక్ల పక్షంలోని ఐదవ రోజున వచ్చే పంచమి తిధినాడు నాగుల పంచమి జరుపుకుంటారు. ఈ రోజున, భక్తులు నాగ దేవతలను (పాములు) పూజిస్తారు, సాధారణంగా పుట్టలలో పాలు పోసి, నైవేద్యాలు సమర్పిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, నాగులు (పాములు) పవిత్రమైనవిగా భావిస్తారు మరియు దేవతలతో సంబంధం కలిగి ఉంటాయి. ఈ రోజున నాగ దేవతలను పూజించడం వలన సర్ప భయాలు తొలగిపోతాయని, సంతాన ప్రాప్తి కలుగుతుందని, రాహు, కేతు దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు. ఈ పండుగను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో వివిధ ఆచారాలతో జరుపుకుంటారు.

### పూజా విధానం

సాధారణంగా, భక్తులు పుట్ట దగ్గరకు వెళ్లి, పాలు, మిరియాలు, పువ్వులతో నాగ దేవతలను పూజిస్తారు. కొందరు వెండి, రాగి లేదా ఇతర పదార్థాలతో చేసిన నాగ పడిగెలను కూడా పూజిస్తారు. కొన్ని ప్రాంతాలలో, పుట్టలో పాలు పోసి, చలిమిడి, చిమ్మిలి, అరటిపండ్లు, తాటి బుర్రగుంజు, తేగలు మొదలైనవి నైవేద్యంగా సమర్పిస్తారు. పిల్లలు కూడా ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. దీపావళి నాడు మిగిలిన మతాబులు, కాకరపువ్వొత్తులు, టపాసులు మొదలైనవి కాల్చి సంబరాలు చేసుకుంటారు.

### నాగ పంచమి నాగుల చవితి వేరు వేరు పండుగలు

నాగ పంచమి, నాగుల చవితి రెండు వేరు వేరు పండుగలు. నాగుల చవితి కార్తీక మాసంలో చవితి రోజున జరుపుకుంటారు. నాగ పంచమి శ్రావణ మాసంలో వస్తుంది. ఈ పండుగను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ మరియు ఇతర ప్రాంతాలలో జరుపుకుంటారు. చాలా మంది భక్తులు ఈ పండుగను ఉపవాసంతో కూడా జరుపుకుంటారు.

## చెన్నంపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల తనిఖీ





బద్వేల్ జులై 28 ప్రభాతవార్త
మండల విద్యాశాఖ అధికారి శ్రీ చెన్నయ్య చెన్నంపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన రికార్డులు, పాఠశాలలో విద్యార్థుల హాజరు, మరియు పాఠశాల జరుగుచున్న ఇంటిని పరిశీలించారు. పాఠశాలలో 65 మంది విద్యార్థుల నమోదుకు 57 మంది విద్యార్థుల హాజరై ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం పాఠశాల నడుపుతున్న బాడుగ ఇంటిని పరిశీలించి నూతనంగా పాఠశాల భవనాలను నిర్మించవలసిన ఆవశ్యకతను గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి ష్నషద్దీన్‌కి చరవాణి ద్వారా తెలియజేశారు, రెవిన్యూ శాఖ వారు పాఠశాల నిర్మించుటకు50 సెంట్ల స్థలము కేటాయించి ఉన్నట్లు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు షామీర్ హుస్సేన్ పాఠశాల భవనాలు త్వరగా నిర్మించినట్లయితే విద్యార్థుల నమోదు పెరుగుతుందని ఆ మేరకు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని విద్యాశాఖ అధికారికి తెలియపరిచారు, వర్షాకాలంలో పాఠశాల ఉరుస్తున్నదని పాఠశాల ఇంటి పైకప్పు పాక్షికంగా శిథిలావస్థలో ఉన్నదని చూపించారు, కాగా పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులకు గాను ముగ్గురు సహ ఉపాధ్యాయులు ఒక ప్రధానోపాధ్యాయుడు హాజరైనారు నూతన పాఠశాల భవనాలు సత్వరమే నిర్మించుటకు తన వంతు కృషి చేస్తానని ఎంఈఓ చెన్నయ్య చెప్పారు. ప్రధానోపాధ్యాయులు షామీర్ హుస్సేన్, సహోపాధ్యాయులు నాగ పార్వతి, శారదా దేవి, లక్ష్మీ నరసయ్య ఉన్నారు.

## డెంగ్యూ మసోత్సవము

బద్వేలు, జూలై 28 ప్రభాతవార్త:




దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలు గురించి, దోమ కాటు వల్ల, కలుగు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, పచ్చ జ్వరం, మొదలగు జ్వరాలు రాకుండా, ఉండాలంటే, ప్రజల అందరి భాగస్వామ్యం తో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించ గలమని తెలియచేసారు, సామజిక ఆరోగ్యకేంద్రం బద్వేల్, సూపరింటెండెంట్, డాక్టర్ సుబ్బారెడ్డి గారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, ఎటువంటి జ్వరం వచ్చిన వెంటనే సమాజిక ఆరోగ్య కేంద్రం, బద్వేల్ వచ్చి గానీ మీ సమీప,ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకొని మందులు వాడాలని, అన్ని వసతులు మా దగ్గరే వున్నాయని, RMP, డాక్టర్స్ దగ్గరికి పోవద్దని, తెలియచేశారు,. ప్రతి శుక్రవారం, ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంభం పాటిస్తే, దోమలను, అదుపు చేయవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఎటువంటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోవాలని అన్ని రకాల మందులు మా దగ్గరే వున్నాయని అన్ని కూడ ఉచితమని ప్రజలకు తెలియ చేశారు,ఈ కార్యక్రమం లో గాంధీ నగర్, గేశిబీది, వైద్యాధికారి, చరత్ చంద్ర , CHC, బద్వేల్ వైద్యాధి కారులు, భరత్, మిగతా అన్ని విభాగాల వైద్యులు, ANM"s, CHC, బద్వేల్, హెడ్ నర్స్, సోమి సుజయంతి,స్టాఫ్ నర్సస్, ఫార్మసీ ఆఫీసర్, నరసింహా రావు, ప్రజలు,పాల్గొన్నారు,




వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

కడప జిల్లా

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్, చక్రాయపేట

అన్నమయ్య జిల్లా

వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేది : 31.07.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086